ప్రజాజ్యోతి
భద్రాద్రి కొత్తగూడెం
బుధవారం | 1 | మే | 2024 | పేజీలు : 8

# పది ఫలితాల్లో భద్రాద్రి జిల్లా 90 శాతం ఉత్తీర్ణత..

## హర్షం వ్యక్తం చేసిన కలెక్టర్ ప్రియాంక అల..



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, ఏప్రిల్ 30, ప్రజాజ్యోతి:**
నేడు విడుదలైన పదవ తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మంచి ఫలితాలు సాధించినట్లు జిల్లా కలెక్టర్ ప్రియాంకల మంగళవారం ప్రకటనలో తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి నేడు విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాలను అందజేశారు. ఈ సంవత్సరం 10వ తరగతి పరీక్షలకు 12,294 మంది విద్యార్థులలో 5,875 మంది బాలురు, 6,419 మంది బాలికలు ఉన్నారు. బాలురు 5,181 మంది ఉత్తీర్ణత సాధించి 88.19 శాతం ఉండగా, బాలికలు 5931 మంది మిగతా 2లో..



# ఆగని మొరం.... అక్రమ వ్యాపారం..!

2లో

- గుట్టలను తవ్వేస్తున్న మాఫియా..
- కనుమరుగవుతున్న వృక్ష సంపద
- సెలవు దినాల్లో జోరుగా సాగిస్తున్న వైనం..
- పట్టించుకోని సంబంధిత అధికారులు

**జూలూరుపాడు, ప్రజాజ్యోతి**

మట్టిమాఫియా రెచ్చిపోతోంది. కళ్లు మూసి తెరిచేలోపు గుట్టలను మాయం చేస్తోంది. అర్ధరాత్రి వేళ ప్రభుత్వ స్థలాల్లో యథేచ్ఛగా తవ్వకాలు జరుపుతుండటంతో నిన్న చూసిన గుట్ట నేటికి పంటచేనులా మారుతోంది. ఇంత జరుగుతున్నా అధికారులు నిమ్మకునీరెత్తినట్టు వ్యవహరిస్తుండటంతో మాఫియా ఆగడాలకు అంతులేకుండా పోతుందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జూలూరుపాడు మండలం చుట్టూ ఉన్న గుట్టలను మాయం చేస్తున్న స్థానిక రెవిన్యూ అధికారులు పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.





- హానికర పదార్థాలతో గుడుంబా తయారీ
- పట్టించుకోని ఎక్సైంజ్ అధికారులు

# విచ్చలవిడిగా... గుడుంబా అమ్మకాలు..!

**బూర్గంపహాడ్, ఏప్రిల్ 30, ప్రజాజ్యోతి:**
మండల పరిధిలో సారపాక రెడ్డిపాలెం మోతే ఇరవైండి లక్ష్మీపురం బూర్గంపాడు మండలంలో గుడుంబా గుప్పు మంటుంది. ఏ వాడలో చూసిన గుడుంబా వాసనలే. గుడుంబా తయారీలో హానికరమైన అమోనియా బ్యాక్టీరియా పొడితో పాటు స్పిరిట్ వంటి పదార్థాలు ఉపయోగించి గుడుంబాను తయారు చేస్తూ... గుడుంబా మాఫియా లక్షల రూపాయలను గడుస్తున్నట్లు తెలుస్తోంది. పారిశ్రామిక ప్రాంతమైన సారపాక మరియు రెడ్డిపాలెం కూలీలు వేల సంఖ్యలో ఉన్నారు. వారు మద్యం దుకాణంలో మద్యం కొనలేక తక్కువ ధరకు లభించే గుడుంబాను సేవిస్తున్నారు. గుడుంబా సేవించి వేలమంది ప్రజలు అవయవాలు మిగతా 2లో..

## "బెల్ట్ షాపుల్లో ఫుల్- వైన్ షాపుల్లో నిల్"



**భద్రాచలం, ఏప్రిల్ 30, ప్రజాజ్యోతి**
వేసవి కాలం కావడంతో బీర్ల కోసం ఎగబడుతున్న మందు బాబులు. ఇదే అదునుగా చేసు కొని వైన్ షాపుల్లో కృత్రిమ కొరతను సృష్టించి, బెల్ట్ షాపుల ద్వారా అధిక ధరలకు విక్రయిస్తూ తమ పబ్బం గడుపుకుంటున్న సిండికేట్ వ్యాపారస్తులు. భద్రాచలంలో బెల్టు షాపులే లేవు అన్నట్లు ప్రవర్తిస్తున్న సంబంధిత అధికారులు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసిన నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న అధికార యంత్రంగం యొక్క వ్యవహార శైలిని చూసి ముక్కున వేలేసుకుంటున్న స్థానికులు. సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోకపోవడంతో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ అయినా కలగజేసుకొని ఈ అక్రమ మద్యం దందాకి అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుచున్నారు.

# పది ఫలితాల్లో భద్రాద్రి జిల్లా 90 శాతం ఉత్తీర్ణత..

## హర్షం వ్యక్తం చేసిన కలెక్టర్ ప్రియాంక అల..

(మొదటి పేజీ తరువాయి)

ఉత్తీర్ణత సాధించి 92.40% ఉన్నారు. బాలుర కంటే బాలికలు 4.21% ఎక్కువ ఉత్తీర్ణత సాధించారని, గత సంవత్సరం 78.53% ఉత్తీర్ణత ఉండగా ఈ సంవత్సరం 90.39% ఉత్తీర్ణత సాధించి రాష్ట్రంలో 26వ స్థానంలో నిలిచారు. గత సంవత్సరం కంటే 11.86% అధిక ఉత్తీర్ణత సాధించారు. జిల్లాలో మొత్తం 87 పాఠశాలలు 100% ఉత్తీర్ణత సాధించగా అందులో ప్రవేట్ పాఠశాలలు 35, ప్రభుత్వ యాజమాన్యాల పాఠశాలలు 52, అదేవిధంగా 10 జీపీఏ 70 మంది విద్యార్థులు సాధించగా, 68 ప్రైవేట్ విద్యార్థులు , 2 ప్రభుత్వ యాజమాన్యాల పాఠశాల విద్యార్థులు ఉన్నారు. జీరో శాతం ఒక్క పాఠశాల అదికూడా ప్రైవేట్ పాఠశాల రీ కౌంటింగ్, రీ వెరిఫికేషన్ కోసం మే నెల 15 వరకు దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. ఫెయిల్ అయిన విద్యార్థులు మే 16 లోపు ఎటువంటి అపరాద రుసుము లేకుండా సంబంధిత పాఠశాలలో ఫీజు చెల్లించవచ్చును. ఫెయిల్ అయిన విద్యార్థులు కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించడానికి ప్రణాళిక తయారు చేయాలన్నారు. ఏసిజిఈ ఎస్ మాధవరావు పాల్గొన్నారు.

# విచ్చలవిడిగా గుడుంబా అమ్మకాలు

(మొదటి పేజీ తరువాయి)

ఆగమవుతున్నాయి ఎక్సేంజ్ శాఖ అధికారులు దాడులు చేద్దామని అనుకున్న కిందిస్థాయి అధికారులు సమాచారంతో వారు తప్పించుకుంటారు. మొక్కుబడిగా ఎక్సేంజ్ శాఖ అధికారులు దాడులు చేసి పట్టుకున్న స్టేషన్ బెయిల్ ఇస్తుండడంతో గుడుంబా తయారీ అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. జిల్లా ఎస్పీ దృష్టి సారించి ప్రజల ప్రాణాలు కాపాడాలని బాధిత కుటుంబాలు కోరుకుంటున్నాయి. గతంలో ఇక్కడ పనిచేసిన ఓ ఎస్సై గుడుంబాను నియంత్రించారు ఆయన బదిలీపై వెళ్లడంతో మళ్లీ విచ్చలవిడిగా తయారీ విక్రయాలు సాగుతున్నాయని పలువురు విమర్శించారు ఇకనైనా సంబంధిత అధికారులు బూర్గంపాడు మండల పరిసర ప్రాంతాల్లో సాగుతున్న గుడుంబా తయారీ విక్రయదారులను దృష్టి సారించాలని తగు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

# ఆగని మొరం అక్రమ వ్యాపారం

**జూలూరుపాడు, ఏప్రిల్ 30, ప్రజాజ్యోతి.**

మట్టి మాఫియా అధికారుల కనుసైగల్లో, సాగుతున్నప్పటికీ మైనింగ్ అధికారులు కానీ సంబంధిత అధికారులు కన్నెత్తి చూసిన దాఖలు లేదు. జూలూరుపాడు మండలం చుట్టూ ఉన్న గుట్టలన్నీ మాయం అవుతున్నాయి. అధికారులతో స్థానిక కాంట్రాక్టర్లు కుమ్మక్కై గుట్టను యదేచ్చగా కనుమరుగు చేస్తున్నట్లు ప్రజల్లో చర్చ జరుగుతోంది. ఈ విషయాన్ని పలువురు తహశీల్దార్ దృష్టికి తీసుకు వెళ్ళగా అధికారులను అధికారులను పంపించి చర్యలు తీసుకుంటామని చెబుతున్నారే తప్ప చర్యలు మాత్రం శూన్యం అయ్యాయి. దీంతో మట్టి మాఫియా రెచ్చిపోయి ఎలాంటి అనుమతులు లేకుండానే ప్రస్తుతం కొన్ని గ్రామాల్లో ఉన్న గుట్టను కొందరు నాయకుల అండదండలతో రాత్రి వేళలో ఇష్టానుసారంగా మట్టిని అమ్ముకుంటున్నారని స్థానికులు గుసగుసలాడుకుంటున్నారు. విచ్చలవిడిగా గుట్టలను అవుతున్నప్పటికీ ఇంతవరకు ఒక్కరి పై కూడా కేసు నమోదు చేయకపోవడం అధికారుల పనితీరు ఎలా ఉందో అర్థమవుతుంది. దీనిపై పలువురు పర్యావరణ వేత్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు అక్రమ మట్టిని తరలించకుండా చూడాలని జరగకుండా ప్రభుత్వ స్థలాలను రక్షించాలని కోరుకుంటున్నాను.

**కనిపించని తనిఖీలు**

అడవులు కాపాడుకోవాలని, గుట్టలను ధ్వంసం చేసేవాళ్లను ఉపేక్షించవద్దని ప్రభుత్వం అటవీ, రెవెన్యూ, మైనింగ్ శాఖలను ఆదేశిస్తూనే ఉన్నా క్షేత్రస్థాయిలో మట్టి దందా యథేచ్ఛగా సాగుతోంది. మండలం తో పాటు గ్రామాలల్లో భారీఎత్తున భవన నిర్మాణాలు జరుగుతున్నాయి. ఇళ్ల వద్ద నింపడానికి భారీఎత్తున మట్టి అవసరం కావటంతో అక్రమార్కుల దాన్ని సొమ్ము చేసుకుంటున్నారు. ట్రాక్టర్కు రూ. 2వేల నుంచి రూ. 3వేలు, టిప్పర్కు అయితే దూరం ఉంటే రూ. 15వేలు, దగ్గర ఉంటే రూ. 10వేల నుంచి రూ. 12వేలు తీసుకుంటున్నారు. కొందరు స్థిరాస్తి వ్యాపారులు వెంచర్లను చదుదు చేయడానికి, మధ్యలో రోడ్ల నిర్మాణానికి గుట్టల మట్టిని తరలిస్తున్నారు. ఇదంతా బాహాటంగానే జరుగుతున్నా చర్యలు తీసుకోవాల్సిన రెవెన్యూ, మైనింగ్ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో ఆకస్మిక దాడులు చేయడం లేదు. అటువైపు కన్నెత్తి చూడటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# మంత్రి పొంగులేటి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు






**పాల్వంచ, ఏప్రిల్ 30, ప్రజాజ్యోతి:**

పాల్వంచలో రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలయ్యాయి. సోమవారం రాత్రి ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ భారీ రోడ్డుషో, కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీకి చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు మంత్రి పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పొంగులేటి వారికి మూడు రంగుల కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పొంగులేటి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ జడ్పీటీసీ బరపటి వాసుదేవరావు, మాజీ జడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరినవారిలో బీఆర్ఎస్ పాల్వంచ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ పి ఆర్ కె ఆచార్యులు, మాజీ కౌన్సిలర్ కాల్వ భాస్కరరావు, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు కాపర్తి వెంకటాచారి, పాల్వంచ కో-ఆపరేటివ్ డైరెక్టర్లు కనగాల నారాయణ, చౌగాని పాపారావు, మైనేని వెంకటేశ్వరరావు, భూక్యా కిషన్, బర్ల వెంకటరమణ, జమాల్ సైదులు, వసుమల్ల సుందరరావు, కాల్వ రామారావు, వర్తక సంఘం అధ్యక్షులు పెండ్యాల కృష్ణమూర్తి, సందు ప్రభాకర్, సమ్మిడి జనార్ధనరెడ్డి, ఎమ్మార్పీఎస్ నాయకులు కొత్తపల్లి సోమయ్య, మిరియాల వెంకటేశ్వర్లు, దాసరి యాకయ్య, గంగుల నరేందర్ రెడ్డి, చల్లగుండ్ల వీరభద్రం, మైనారిటీ నాయకులు మస్తాన్ ఖురేషి, ప్రముఖ న్యాయవాది తుమ్మల శివారెడ్డి, మసనం శ్రీనివాస్, సూరారం ఎంపీటీసీ భూక్యా శంకర్, మాజీ సర్పంచ్ లు అజ్మీరా జగదీష్, కొమరం రాణి, పసల గోపి, సక్కుబాయి, తేజావత్ విజయ బాబు, ఈసం శ్రీను, మొక్కేటి నగేష్, బానోత్ బిచ్చు, రమేష్ తదితరులున్నారు.

# మా జాతులను బతకనివ్వండి..!

**-పండ్ల చెట్లను పెంచాలి..**

**-మానవత్వం మరిచిన మనుషులు..**

**-వానర సైన్యం వేడుకోలు..**

**ఇల్లందు, ఏప్రిల్ 30, ప్రజాజ్యోతి:**

కోతి నుంచి మానవ పరిణామ క్రమం ఆవిర్భవించింది. సృష్టిలో మాట్లాడి చెప్పగలిగే శక్తి మనుషులకు మాత్రమే ఉంది. అన్ని జన్మలలోకి మానవ జన్మ ఉత్తమమైనది. మానవజాతి స్వార్థం లేకుండా కలిసి మెలసి జీవనం సాగించే వారు. ఆపద వస్తే అందరూ ఆదుకునేవారు. జీవకోటి లోని ప్రాణులను మంచిగా చూసుకునేవారు. పంచ భూతాలకు హాని తలపెట్టే వారు కాదు. మనుషులు జంతువులపై ప్రేమ, అనురాగం, ఆప్యాయతలు కలిగి ఉండేవారు. పశు పక్షాలు, జంతువులకు సమృద్ధిగా ఆహారం లభించేది. వేటికి దొరికే స్థానాలలో వాటికి ఆహారం లభించేది. దీంతో జీవకోటిలోని జీవులు సుఖంగా జీవించేది. చెట్లు అన్ని విధాల మానవులకు మేలు చేస్తాయి. కానీ మనుషులు మాత్రం చెట్లకు హాని చేస్తున్నారు. మనుషులలో స్వార్థం నాగుపాము కంటే విషమంగా తయారైంది. ఈర్ష పెరిగిపోయాయి.



జీవుల పట్ల జాలి లేకుండా పోయింది. జీవకోటిలో మానవుల మనుగడకు ముడిపడి ఉందని గ్రహించలేక పోతున్నారు. జంతువులకు ఎక్కడ పడితే అక్కడ ఆహారం లభించేది. కానీ నేడు ఆహారం దొరకక చిక్కిశల్యమవుతున్నాయి. అందులో వానర జాతి ఒకటి. అడవులు, కంచెలలో ఆహారం లభించక ఊళ్లో మీదకు వచ్చి పడుతున్నాయి. కోతుల బాధలతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. పెరటిలో పెరిగిన కూరగాయల చెట్లు,చేను లలో వేసిన పంటలను బ్రతకనివ్వడం లేదు. ఇంట్లోకి ప్రవేశించి దొరికిన వాటిని దొంగలించు పోయి తమ కడుపు నింపు కుంటున్నాయి. మాకు ఆహారం దొరికే ప్రాంతాలను నాశనం చేయడంతో మేము మీ ప్రాంతాలకు రావాల్సి వస్తుందని వానరులు చెబుతున్నాయి. నాడు చెట్లు విరివిరిగా ఉండేవి. పండ్లు, ఫలాలు సమృద్ధిగా లభించేవి. పక్షులు, జంతువులకు ఆహారం కొరత లేకుండా ఉండేది. జంతువులు అడవులలో నివసించే పచ్చని చెట్లు, ఆహ్లాదకర వాతావరణం ఉండేది. ప్రస్తుతం చెట్లను నరికి వేస్తున్నారు. దీంతో పశుపక్షాదులు, జంతువులకు ఆహారం దొరకక గ్రామాలు, పట్టణాల్లో సంచరించడం ప్రారంభించాయి. అందులో ముఖ్యంగా కోతులు. కోతులకు అడవులలో ఆహారం లభించక ఇళ్ళలోకి ప్రవేశించి దొరికిన వాటిని దొంగలించి ఆకలి తీసుకుంటు న్నాయి. తెలంగాణ ప్రభుత్వం అడవుల పెంపకం కోసం కృషి చేయడం జరుగుతుంది. హరితహారం, పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి పథకాలతో మొక్కలను పెంచి సంరక్షించి చెట్లుగా తయారు చేయాలని భావిస్తున్నారు. రూ. కోట్లు ఖర్చు చేస్తున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టణాలు, గ్రామాల్లో రోడ్లకు, గట్లకు ఇరువైపులా చెట్లు పెంచాలి. అడవుల విస్తీర్ణం





అధికంగా చేస్తే కోతులు అడవి బాట పడతాయి. కోతులకు కూడా మాకు ఆహారము దొరికే విధంగా పండ్ల చెట్లు పెట్టిస్తే మా బాధలు మేము పడతాం. మనుషులను బాధ పెట్టం. మనుషుల్లారా మానవత్వంతో ఆలోచించి పండ్ల చెట్లను పెంచండి. మా జాతిని బతకనివ్వండి అని మూగ మనసులతో చెప్తున్నాయి. ఆ దిశగా ప్రభుత్వం పల్లె, పట్టణ ప్రగతి కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుంది. వచ్చే ఐదేళ్లలో పెట్టిన మొక్కలు పెరిగి ఫలాలు ఇచ్చే దశకు చేరుకుంటే మా బతుకు మేము బతుకుతామని కోతులు వేడుకుంటున్నాయి.

# ఓటు వేసిన ప్రతి ఒక్కరినీ మర్చిపోను

**డివిజన్ అభివృద్ధి నా ప్రధాన ఎజెండా..**

**3 నెలల్లోనే 59:90 కోట్ల పనులు ప్రారంభం**

**ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటా....**

**ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు**



*భద్రాచలం ఏప్రిల్ 30, ప్రజా జ్యోతి:* తనను నమ్మి ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రతి ఒక్కరికి, ప్రజల ఆశీస్సులతో భద్రాచలం నియోజకవర్గ ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు సాయశక్తుల కృషి చేస్తానని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పేర్కొన్నారు. ప్రజలకు సేవ చేయాలనే తలంపుతోనే రెండు శతాబ్దాలుగా రాజకీయంలో కొనసాగుతున్నాను. నన్ను ఆదరించి ఎమ్మెల్యేగా గెలిపించుకున్న ప్రజలకు రుణపడి ఉంటాను అని తెలిపారు. భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధి కోసమే పార్టీ మారాను తప్ప ప్రలోభాలకు కాదని, భద్రాచలం చరిత్ర ఒకసారి చూసుకుంటే ఒక పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే భద్రాచలంలో ప్రతిపక్షం ఎమ్మెల్యే ఉండేవారు. అందువలన నియోజవర్గం అభివృద్ధి చెందటం లేదని కారణంతోనే పార్టీ మారానని ఎమ్మెల్యే వెంకట్రావు తెలిపారు. మూడు నెలల్లోనే వెంకటాపురం మండలానికి జూనియర్ కళాశాల మంజూరు చేయడం జరిగిందని, ఎన్నికల అనంతరం చర్ల మండలానికి ఫైర్ స్టేషన్, దుమ్ముగూడెం, చర్ల, వెంకటాపురం, వాజేడు మండలాల్లో మంచినీటి సమస్య, ఇతర సమస్యలు అలాగే పై మండలంలో అసంపూర్తిగా ఉన్న సాగునీటి ప్రాజెక్టులకు నవీకరణ చేసేందుకు ప్రభుత్వం నుంచి నిధులు తీసుకొచ్చి రైతులకు సాగునీటి కష్టాల లేకుండా చేస్తానని హామీ ఇచ్చారు. ఇప్పటికే దుమ్ముగూడెం మండలం లో గుర్రాలబైలు, లచ్చిగూడెం లో 3 కోట్ల రూపాయల నిధులతో చెక్ డ్యాములు పనులు ప్రారంభించడం జరిగిందని చర్ల మండలంలోని పెద్ద మీడిసిలేరు లో కూడా 3: 30 కోట్లు లతో చెక్ డాం పనులు ప్రారంభించడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. భద్రాచలం దేవస్థానం అభివృద్ధి. అయిదు పంచాయితీల విలీనం , ఇప్పటికే భద్రాచలం లో కరకట్ట పనులు జరుగుతున్నాయి. సొంతిల్లు లేని పేదలకు సొంతిల్లు కల సహకారం చేస్తానని అన్నారు. నేను గెలవడం కోసం సహాయ శక్తుల కష్టపడ్డ ప్రతి ఒక్కరిని నేను మర్చిపోలేదు. నా మనసులో సుస్థిర స్థానం ఉందని అన్నారు. నా ప్రాణం ఉన్నంతవరకు ప్రతి ఒక్కరిని గుండెల్లో పెట్టుకొని చూసుకుంటా, పార్టీలకు అతీతంగా మీకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని ప్రజలకు ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు భరోసా ఇచ్చారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానని తమకే కష్టం వచ్చినా తనను సంప్రదించాలని ప్రజలను కోరారు. కేంద్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ,పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. తద్వారా నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు.

# రఘురామిరెడ్డి గెలుపును ఎవరు ఆపలేరు

**కొత్తగూడెం నియోజకవర్గం నుంచి లక్ష మెజార్టీని అందిస్తాం**

**కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు**



*కొత్తగూడెం క్రైమ్, ఏప్రిల్ 30, ప్రజాజ్యోతి:* ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గం నుంచి మిత్రపక్షాల మద్దతుతో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి రఘురామి రెడ్డి గెలుపును మతతత్వ శక్తులకు, దానికి పరోక్షంగా సహకరించే ఏ శక్తి అడ్డుకోలేదని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, తెలంగాణ రాష్ట్ర సిపిఐ కార్యదర్శి కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు. పట్టణంలోని తాటి పల్లి రెసిడెన్సీ సమావేశ మందిరంలో మంగళవారం జరిగిన కాంగ్రెస్, సిపిఐ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజల కష్టాలు తెలిసిన కాంగ్రెస్, కమ్యూనిస్టులకు మాత్రమే అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రజలు విశ్వాస్వసిస్తు న్నారని, వారి నమ్మకానికి అనుగుణంగా అభివృద్ధి చేస్తామని అన్నారు. బిజెపికి గాని, బిఆర్ఎస్కు గాని రాష్ట్రంలో ప్రజా బలం లేదని, అంగబలం, అర్థ బలంతో, సెంటిమెంటుతో సీట్లు సాధించేందుకు పాట్లుపడు తోందని అన్నారు. కొత్తగూడెం నియో జకవర్గం నుంచి రఘురామి రెడ్డికి లక్ష మెజారిటీ అందించే లక్ష్యంతో కాంగ్రెస్, కృమునిస్టు కర్యర్తలు కృషిచేయా లని పిలుపునిచ్చారు. సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అధ్యక్షతన జరిగిన సమావేశంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు తుళ్లూరు బ్రహ్మయ్య, కొత్వాల శ్రీను, కంచర్ల చంద్రశేఖర్, ఆళ్ల మురళి, నాగ సీతా రాములు, ఎడవల్లి కృష్ణ, కోనేరు సత్యనారాయణ, జెవిఎస్ చౌదరి, సిపిఐ జిల్లా నాయకులు ముత్యాల విశ్వనాథం, చంద్రగిరి శ్రీనివాసరావు, దుర్గరాసి వెంకటేశ్వర్లు, సలిగంటి శ్రీనివాస్, వి పూర్ణచందర్ రావు, వాసిరెడ్డి మురళి, భూక్యా దస్రు పాల్గొన్నారు.

# సబ్ జైలును సందర్శించిన జడ్జి కీర్తి చంద్రిక రెడ్డి





*ఇల్లందు, ఏప్రిల్ 30, ప్రజాజ్యోతి:* ఇల్లందు సబ్ జైలును మంగళవారం ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి సందర్శించారు. అనంతరం ఖైదీలకు మెనూ ప్రకారం సదుపాయాలు అందుతున్నాయో లేవో వారినే స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఆర్థిక స్తోమత లేని ఖైదీలకు ఫ్రీ లీగల్ ఎయిడ్ క్లినిక్ ద్వారా న్యాయవాదిని నియమిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ జైల్ సూపరిండెంట్ ఎన్. చంద్రశేఖర్, హెడ్ వార్డెన్ సి హెచ్. భుజరంగ రాజు, సబ్ జైల్ సిబ్బంది శోభన్, శాంతి స్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

## 10లో మార్గదర్శిని అత్యున్నత ఫలితాలు





*ఇల్లందు, ఏప్రిల్ 30, ప్రజాజ్యోతి:* రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం విడుదలైన 10వ తరగతి ఫలితాలలో మార్గదర్శిని హైస్కూల్ విద్యార్థులు అత్యున్నత ఫలితాలు సాధించారు. ఏ. అభిజ్ఞ - 9.8, యం. సిద్ధార్థ - 9.7, పి. గంగోత్రి - 9.5, ఏ. నందిత్ చక్రవర్తి - 9.3, వి. చరణ్ సాయి - 9.3, ఏ. నాగసాయి గణ రోహిత్ - 9.2, కె. లక్ష్మీ నీరజ్ - 9.0, సీహెచ్. యశ్వంత్ - 9.0, నిఖిల్ ప్రజాపత్ - 9.0, ఎస్. సంజన - 9.0, బి. సుమ హర్షిత - 9.0, బి. తిలక్ నాయక్ - 9.0, కె. సాయిచంద్ - 9.0, డి. లహరిక - 9.0 సాధించినట్లు పాఠశాల యాజమాన్యం తెలిపారు. 9 పాయింట్లకు పైగా సాధించిన విద్యార్థులు, ఉత్తీర్ణులైన విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం తరపున శుభాకాంక్షలు తెలియజేశారు.

## మైనార్టీ పాఠశాలలో 100 శాతం ఉత్తీర్ణత





*ఇల్లందు, ఏప్రిల్ 30, ప్రజాజ్యోతి:* 10వ తరగతి పరీక్ష ఫలితాలలో మైనార్టీ పాఠశాల విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు మంగళవారం పాఠశాల ప్రిన్సిపాల్ భీమనపల్లి కృష్ణ తెలిపారు. 47 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 47 మంది ఉత్తీర్ణత సాధించారు. షేక్ తాజ్ కమల్ 9.0, ఆకాష్ 9.0 లు జీపిఏ పాయింట్లు సాధించారన్నారు. మైనార్టీ పాఠశాల విద్యార్థులను జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి సంజీవరావు, రీజనల్ లెవల్ కోఆర్డినేటర్ అరుణ కుమారి, జిల్లా కోఆర్డినేటర్ అఫ్రోజ్, పాఠశాల ప్రిన్సిపల్ భీమనపల్లి కృష్ణ లు విద్యార్థులను అభినందించారు.

## పోలింగ్ కేంద్రాలలో సౌకర్యాలు పూర్తిస్థాయిలో ఉండాలి

**- ఎంపీడీవో విజయభాస్కర రెడ్డి**




*పాల్వంచ, ఏప్రిల్ 30, ప్రజాజ్యోతి:* మే 13న పార్లమెంట్ ఎన్నికల దృశ్య పోలింగ్ కేంద్రాలలో సౌకర్యాలు పూర్తిస్థాయిలో ఉండాలని ఎంపీడీవో విజయభాస్కర రెడ్డి సూచించారు. మంగళవారం పాల్వంచ మండలంలోని రేగులగూడెం, మల్లారం, ఉల్వనూరు, మందరకాలపాడు, నత్యనారాయణపురం కారేగట్టు, ప్రభాత్ నగర్, పాండురంగాపురం, సూరారం పోలింగ్ కేంద్రాలను పరిశీలించి, అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా జరుగుతున్న పనులు మరుగుదొడ్లు, విద్యుత్ సౌకర్యం, త్రాగునీరు ఏర్పాట్లు వారం రోజులలో పూర్తి చేయాలని, అన్ని పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాలు ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ బొగ్గ నారాయణ, కార్యదర్శులు రాజు, రమేష్, ప్రభాకర్, రణధీర్, సతీష్, మంగ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో పిల్లలు జాగ్రత్తలు తీసుకోవాలి

డాక్టర్ తేజస్విని



జూలూరుపాడు, ఏప్రిల్ 30, ప్రజాజ్యోతి

పిల్లల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా లేకుంటే ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందని ప్రమాదాలు జరగకముందే జాగ్రత్తలు చేపట్టడం మంచిదని జూలూరుపాడు పీహెచ్సీ డాక్టర్ తేజస్విని అన్నారు. ఉదయం, సాయంత్రం ఎండలేని సమయాల్లోనే పిల్లలను బయటికి అనుమతించటం శ్రేయస్కరం అని ఎండ సమయంలో పిల్లలకి కథలు చెప్పు, రైమ్స్,పాటలు పాడిస్తూ, పుస్తకాలు చదివిస్తూ, బొమ్మలు వేయిస్తూ, ఇంట్లో ఆడుకునే ఆటలు ఆడుకునేలా చూసుకోవాలని, కొబ్బరినీళ్లు, బార్లీ, సబ్జా, సగ్గుబియ్యం వంటి ద్రవాలు తాగించాలని . సీజనల్ ఫ్రూట్స్, అన్నీ రకాల ఆకుకూరలు, కూరగాయలు తినిపించాలి. పిల్లలకి రెండు పూటలు తప్పక గోరువెచ్చని నీటితో స్నానం చేయించాలని శరీరంలో ఎక్కువ వేడి ఉన్నట్టయితే తడిబట్ట తో తుడుస్తూ ఉండాలని అన్నారు.

**ఇంట్లో చల్లని వాతావరణం ఉండేలా చూడాలి**

ఇంట్లోకి వేడిగాలి నేరుగా చొచ్చుకు రాకుండా చుట్టూ మ్యాట్ ల వేలాడదీయాలని. ఇవి పూర్తిగా తడి ఆరిపోకుండా చూసుకోవడం వల్ల గదులన్నీ చల్లని వాతావరణాన్ని కలిగి ఉంటాయి అని పిల్లలకు పలుచటి, మెత్తటి కాటన్ దుస్తులు వేయాలి. బయటికి వెళ్లాల్సివస్తే గొడుగు, టోపీ,తప్పకుండా ధరించాలని. దాహంతో



సంబంధం లేకుండా మంచి నీరు వారికి అందించాలని. సాధ్యమైనంత వరకు నిలువ ఆహారం జోలికి పోకుండా తాజా ఆహారం మాత్రమే పెట్టాలని . వేసవి కాలంలో బ్రేక్‌ఫాస్ట్ తరువాత నిమ్మకాయ రసం, ఖర్జూరం పిల్లలకు ఇస్తే జీర్ణశక్తి పెరుగుతుంది అన్నారు

**తాజా ఆహారాన్ని అందించాలి**

వేసవి కాలంలో వండిన పదార్థాలు ఎండవేడి కి త్వరగా చెడిపోతాయని , అలాగని ఫ్రిజ్ లో పెట్టుకుని తింటే, అధిక చల్లని పదార్థాలు ఆరోగ్యానికి హాని కలుగజేస్తాయని. ఏ మాత్రం అజాగ్రత్త వహించినా పిల్లల్లో వాంతులు, విరేచనాలకు కారణం కావచ్చు అని ఫ్రిజ్ ల్లో కూలింగ్ నీరు తాగడం వల్ల పిల్లలు వెంటనే జబ్బుల బారిన పడే అవకాశాలు ఉంటాయి. ఎండాకాలం వచ్చే వ్యాధులు వేగంగా వ్యాపిస్తాయి. కళ్ళకలక, గవద బిళ్ళలు, టైఫాయిడ్, పొంగు, అతిసారా, కామెర్లు ఎక్కువగా వ్యాపిస్తాయని . ఈ వ్యాధుల విషయంలో అప్రమత్తగా ఉండాలి. పిల్లలు డీహైడ్రేషన్ కి లోనయినట్లు అనిపించినా ఉప్పు, పంచదార కలిపిన నీరు త్రాగించాలని తెలియజేశారు .

**నీటికి దూరంగా..**

వేసవి కాలంలో పిల్లలను నీటికి దూరంగా ఉండేలా చూడాలని విద్యార్థులు స్నేహితులతో కలసి సరదాగా ఈతకు వెళ్తుంటారని, కొంత మంది పాత బావుల్లో కూడ ఈతకు పోతుంటారని. వేసవి కాలంలో సరదాగా మిత్రులతో కలసి ఈత వెళ్లి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని. ఈ విషయంలో తల్లిదండ్రులు పిల్లలు ఈత కోట్టే ముందు పిల్లల పట్ల పలు జాగ్రత్తలు తీసుకోవాలని. చిన్నారులను నీటికి దూరంగా ఉంచడమే మంచిదని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ విషయంలో



తల్లిదండ్రులు అప్రమత్తతో లేకుండటే ప్రమాదాలకు అవకాశం ఉంది అని అన్నారు.



## పదవ తరగతిలో సత్తా చాటిన గిరిజన బిడ్డ

జూలూరుపాడు, ఏప్రిల్ 30, ప్రజాజ్యోతి



జూలూరుపాడు మండలం పాపకొల్లు గ్రామానికి చెందిన ధరావత్ నాగేశ్వరరావు, జయ, మధ్యతరగతి దంపతుల గిరిజన బిడ్డ గీత ఉజ్వల దేవి పదవ తరగతిలో 9.2 జీ పి తో సత్తా చాటారు. ఒకటవ తరగతి నుంచి నాలుగో తరగతి వరకు జూలూరుపాడు మండల కేంద్రంలోని సాయి ఎక్సెంట్ పాఠశాలలో చదువుతూ, అదే పాఠశాలలో గురుకులంలో సీటుకై శిక్షణ పొంది భద్రాచలం లోని గిరిజన గురుకుల పాఠశాలలో సీటు సాధించారు. ఐదు నుండి 10వ తరగతి వరకు భద్రాచలంలోని గిరిజన గురుకుల పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తూ పదవ తరగతిలో మంచి ప్రతిభ కనబరిచి తన సత్తా చాటారు. పదవ తరగతిలో ప్రతిభ కనబరిచిన గీత ఉజ్వల దేవిని ఉపాధ్యాయులు గ్రామస్తులు అభినందించారు.

## పది ఫలితాలలో శ్రీ చైతన్య జయకేతనం







మణుగూరు రూరల్, ఏప్రిల్ 30, ప్రజాజ్యోతి

మంగళవారం వెలువడిన పది ఫలితాలలో మణుగూరు శ్రీ చైతన్య పాఠశాల అత్యధిక 10 పాయింట్స్ సాధించి జై కేతనం ఎగురవేసింది. శ్రీ చైతన్య పాఠశాలలో ముగ్గురు విద్యార్థులు 10/10 సాధించారని ప్రిన్సిపల్ యుగంధర్ తెలిపారు. తమ పాఠశాల విద్యార్థులు ఏ రాహుల్ హాల్ టికెట్ నెంబర్ 2409107710, సి హెచ్ అనూష హాల్ టికెట్ నెంబర్ 2409107831, యు. శృతి హాల్ టికెట్ నెంబర్ 2409107701 పదికి పది సాధించారన్నారు. పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ మణుగూరు డివిజన్లోని 10/10 సాధించడం గర్వకారణమని దీనికి సహకరించిన విద్యార్థులు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేశారు. శ్రీ చైతన్య పాఠశాలలో విద్య తో పాటు గుణాత్మకమైన మార్పు వచ్చేందుకు కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి విషయంలోనూ ముందంజలో ఉండుటకు ఉపాధ్యాయుల కృషి తల్లిదండ్రుల యొక్క ఆదరణ ఎంతగానో ఉందని కొనియాడారు. ఈ సందర్భంగా విద్యార్థులను పుష్ప గుచ్చాలు ఇచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ నరేష్, సి బ్యాచ్ ఇంచార్జ్ భాస్కర్ రెడ్డి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# డాక్టరేట్ పొందిన మ్యూజిక్ టీచర్ కు ఘనంగా సన్మానం





**గుండాల, ఏప్రిల్ 30, ప్రజాజ్యోతి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మామ కన్ను ఏకలవ్య స్కూల్లో మ్యూజిక్ టీచర్ గా వర్క్ చేస్తున్న కొమరం సాంజిత 2024 ఏప్రిల్ 28న సంస్కృతి సాహితీ గానసభ హైదరాబాద్ ఆధ్వర్యంలో గౌరవ డాక్టరేట్ పట్టాను అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఏకలవ్య రెసిడెన్షియల్ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సీమల సంధ్యారాణి మాట్లాడుతూ మా స్కూల్లో సంగీతం ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న కొమరం సాంజిత డాక్టర్ రేట్ పట్టాను పొందినందుకుగాను మాకెంతో గర్వకారణంగా ఉందన్నారు.

ప్రత్యేకించి మా స్కూల్ కి రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అదేవిధంగా సెప్టెంబరు 9.2023న కాకతీయ మహానంది పురస్కారం అందుకొని, అదేవిధంగా జనవరి 3200024న ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డులు చోటు దక్కించుకొని, ఇంకా అదే విధంగా మార్చి 17.2024న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఉత్తమమైన పురస్కారం అందుకోవడం జరిగిందని అన్నారు. ఇంక ఈ ఏమ్ ఆర్ యస్ సొసైటీ కి ఉన్నతమైన సేవలు అందిస్తూ ఇంకా మరిన్ని పథకాలు పొందాలని ఆదర్శంగా ఎదగాలని ఆమె అన్నారు..

అనంతరం సాంజిత ను ఘనంగా పట్టు శాలువతో సన్మానించారు. గౌరవ డాక్టరేట్ పట్టా పొందేందుకు సహకరించిన భర్త కొమరం సత్యనారాయణ పోలీస్, పాఠశాలలో ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ ఈసం రజిత, పాఠశాల బోధన బోధ నేతల సిబ్బందికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

# ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి : డీఎస్పీ చంద్రభాను






**గుండాల, ఏప్రిల్ 30, ప్రజాజ్యోతి**

రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఇల్లందు డిఎస్పి చంద్రభాను అన్నారు. మంగళవారం గుండాల మండలం రోళ్లగడ్డ, నర్సాపురం తండాలు సందర్శించి ఓటు యొక్క ప్రాముఖ్యతను వివరించారు. మే 13 వ తారీఖున జరిగే పార్లమెంట్ ఎలక్షన్ లో ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోలని, ప్రజలు ఎన్నికలలో నిర్భయంగా ఓటు వేయడానికి ముందుకు రావాలని, ఎటువంటి హింసాత్మాక ఘటనలు జరుగకుండా కేంద్ర బలగాలతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. డబ్బులు కోసం ఓటు హక్కు అమ్ముకోవద్దు అని తెలిపారు. వేసవి కాలం కనుక ఉదయం పూట ఓటు హక్కు వినియోగించు కోవడానికి ఎక్కువగా వెళ్ళాలి అని తెలిపారు. సోషల్ మీడియా లో ఇతర పార్టీల గురించి తప్పుడు ప్రచారాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాము అని తెలిపారు. ఆ తర్వాత గుండాల చెకపోస్ట్ ని సందర్శించి సిబ్బందికి తగిన సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐ రవీందర్ ఎస్సై రాజశేఖర్ పాల్గొన్నారు.

# పశు వైద్యశాలను తనిఖీ చేసిన డివిఏహెచ్ఓ పురేందర్



**గుండాల, ఏప్రిల్ 30, ప్రజాజ్యోతి**

ప్రాథమిక పశువైద్య కేంద్రంలో మంగళవారం జిల్లా డివిఏహెచ్ఓ డాక్టర్ పురేందర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. పశువుల వైద్యానికి సంబందించిన పలు రిజిస్టర్ లను పరిశీలించారు. అదేవిదంగా వేసవికాలంలో పశువులకు వచ్చే దొబ్బ వాపు, జబ్బ వాపు, వంటి వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పశువులను మేపే పలు యాజమాన్య పద్ధతులను రైతులకు అవగాహనా సదస్సులను నిర్వహించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ బి. రాజేష్, వెటర్నరీ అసిస్టెంట్ హరికిరణ్, సిబ్బంది పాల్గొన్నారు.

# 10 ఫలితాలలో మాంటిస్సోరీ విజయదుందుభి








**ఇల్లందు, ఏప్రిల్ 30, ప్రజాజ్యోతి:**

రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం విధులైన 10వ తరగతి ఫలితాలలో పట్టణంలోని మాంటిస్సోరీ హైస్కూల్ విద్యార్థులు విజయదుందుభి మోగించారు. 6 గురు విద్యార్థులు 10 జీపిఏ పాయింట్లు సాధించినట్లు యాజమాన్యం తెలిపింది. వై. అర్చన 10, మనస్విని, 10, శ్రీకర్ 10, ఎస్. శ్రీవర్ధన్ 10, జీ. ప్రహర్ష 10, ఎన్. కోమలి 10 జీపిఏ పాయింట్లు సాధించారు. పాఠశాలలో 141 మంది పరీక్షలకు హాజరు కాగా 139 మంది ఉత్తీర్ణత సాధించారు. అనంతరం పాఠశాల డైరెక్టర్ తంగళ్ళపల్లి సుధాకర్ విద్యార్థులకు స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.





# అనారోగ్యంతో వీఆర్వో మృతి

## భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించిన సొసైటీ చైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి



**జూలూరుపాడు, ఏప్రిల్ 30, ప్రజాజ్యోతి**

మండల కేంద్రంలోని పాపకొల్లు గ్రామంలో వీఆర్ఏ గా విధులు నిర్వహిస్తున్న పురేటి వెంకటేశ్వర్లు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. ఆయన మృతి పట్ల జూలూరుపాడు మండల సొసైటీ చైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి భౌతిక కాయాన్ని సందర్శించి పూలమలా వేసి సంతాపం తెలిపి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాపకొల్లు గ్రామంలో అనేక సంవత్సరాల నుండి వీఆర్ఏ గా సేవలు అందించి ప్రజల ఆదరభిమానులు పొందిన వ్యక్తి వెంకటేశ్వర్లు అని ఆయన మరణం గ్రామానికి తీరని లోటు అని ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని వేడుకుంటున్నాను అని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో వెంగన్నపాలెం ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదన్ రావు, వేల్పుల నరసింహారావు ,పోతురాజు నాగరాజు, నర్వినేని పుల్లారావు ,లాలు నాయక్, చౌడం నరసింహారావు, రామిశెట్టి రాంబాబు ,శాంతి లాల్, చిట్టిబాబు, ధర్మరాజుల వెంకటనారాయణ, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్ రాథోడ్ ,మిరియాల కిరణ్ కుమార్ , భుక్యా అమ్ము, అరిగెల నరసింహారావు, మంద దేవేందర్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# బాలుర ప్రభుత్వ పాఠశాలలో మొదటి స్థానం పొందిన నిఖిల్

**బూర్గంపహాడ్, ఏప్రిల్ 30, ప్రజాజ్యోతి**

బుర్గంపహాడ్ ప్రభుత్వ ఉన్నతపాఠశాల లో చదువుతున్న దేశబోయిన నిఖిల్ మంగళవారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో పాఠశాల 8.2 మార్కులతో మొదటిస్థానం సాధించాడు . తల్లిదండ్రులతో పాటు నిఖిల్ కి విద్యావేత్తలు, ప్రముఖులు గ్రామ పెద్దలు గ్రామస్తులు స్థానికులు శుభాకాంక్షలు తెలియజేశారు.



# నేటి నుండి ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు ప్రారంభం



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, ఏప్రిల్ 30, ప్రజాజ్యోతి:**

రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ సహకారంతో జిల్లా యువజన క్రీడల అధికారి ఆధ్వర్యంలో మే ఒకటో తేదీ నుండి 31వ తేదీ వరకు జిల్లాలోని గ్రామీణ పట్టణసంస్థ ప్రాంతాల్లో వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను ఉచితంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా యువజన, క్రీడల అధికారి ఎం పరంధామ రెడ్డి ప్రకటనలో తెలిపారు. నెల రోజులపాటు నిర్వహించే వేసవి శిక్షణ శిబిరాల్లో 14 ఏళ్ల లోపు బాల బాలికలకు ఉచితంగా క్రీడలను నేర్చుకునే అవకాశాలను కల్పిస్తున్నామన్నారు. నిత్యం ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు సాయంత్రం 5 గంటల నుండి 7 గంటల వరకు శిక్షణ ఇవ్వనున్నట్లు. ఈ వేసవి శిక్షణ శిబిరాల్లో తల్లిదండ్రులు తమ పిల్లల్ని చేర్పించిన మంచి నైపుణ్యం ఉన్న క్రీడాకారులుగా తీర్చిదిద్దడానికి ఈ వేసవి శిక్షణ శిబిరాలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన తెలిపారు.

# బలరాం నాయక్ ను భారీ మెజారిటీతో గెలిపించండి

**- భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పోదెం వీరయ్య, ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు**



**చర్ల, ఏప్రిల్ 30, ప్రజాజ్యోతి**

మే 13న జరగనున్న మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ని భద్రాద్రి నియోజకవర్గం నుంచి భారీ మెజార్టీ గెలిపించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిలుపునిచ్చారు. చర్ల మండల కేంద్రం లో మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసుకున్నామని, దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసుకుంటే మంచిది అన్నారు. దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ గాలి వీస్తోందని, మోడీ ఇంటికి పోవడం ఖాయమని తెలియజేశారు. బలరాం నాయక్ ను గెలిపించు కోవడానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రజలు ఆరు గ్యారెంటీ పథకాలను పొందుతూ, ప్రజలు ఎంతో హర్షిస్తున్నారని భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు అన్నారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని వీరయ్య పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత స్థానిక ఎన్నికలు కూడా జరగబోతున్నాయని, కష్టపడే ప్రతి కాంగ్రెస్ నాయకుడికి, కార్యకర్తకు పెద్ద పీట కల్పిస్తామని వెల్లడించారు. ఈ సమావేశంలో టిపిసిసి సభ్యులు నియోజకవర్గ కోఆర్డినేటర్ నలపు దుర్గాప్రసాద్, కోఆర్డినేటర్ రామకృష్ణ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షులు చింతిర్యాల రవికుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రసూల్, యశోద రాంబాబు, రౌతు నరసింహారావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆవుల విజయ భాస్కర్ రెడ్డి, మహిళా అధ్యక్షులు మడకం పద్మ ఎంపిటిసి, ఎస్సి సెల్ నాయకులు సల్మాన్, జడ్పిటిసి ఇరప శాంత, కర్నాటి మధు, సుందర్ సురేష్, పరుచూరి రవికుమార్, జవ్వాది రవి, ఇరప శ్రీను, చీమలమర్రి మురళీకృష్ణ, ఆర్కె నాగరాజు, ప్రవీణ్, చల్లా పవన్ కుమార్, మనోహర్, సత్తిబాబు, వరప్రసాద్, లాలయ్య, ముఖ్య కార్యకర్తలు, నాయకులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# పదికి పది సాధించారు

**- పదిఫలితాలలో జవహర్ విద్యార్థుల హవా**

**- మండలంలో 86.9% ఉత్తీర్ణత**



**అశ్వారావుపేట, ఏప్రిల్ 30, ప్రజాజ్యోతి:**

పదో తరగతి పరీక్షా ఫలితాల్లో మండలంలోని విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనపరిచారు. మండల వ్యాప్తంగా 86.9% ఉత్తీర్ణత సాధించారు. పట్టణంలోని జవహర్ విద్యాలయంలో 50 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవగా 49 మంది ఉత్తీర్ణత సాధించారు. ఇదే పాఠశాలకు చెందిన కె.పల్లవి అనే విద్యార్థి 10కి 10జీపిఏ పాయింట్లు సాధించగా 18మంది విద్యార్థులు 9 పాయింట్లు పైగా మార్కులు సాధించినట్లు కరస్పాండెంట్ ఇనుగంటి ప్రవీణ్ తెలిపారు. 10/10సాధించిన విద్యార్థులను పలువురు మండల ప్రముఖులు ఉపాధ్యాయులు అభినందించారు.

# నియోజకవర్గ కేంద్రంలో పోలీసులు ఫ్లాగ్ మార్చ్






**అశ్వారావుపేట, ఏప్రిల్ 30, ప్రజాజ్యోతి:**

త్వరలో జరుగనున్న లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా ప్రజలు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించు కునేలా, వారిలో విశ్వాసాన్ని పెంపొందించే చర్యల్లో భాగంగా మంగళవారం అశ్వారావుపేటలో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. పట్టణంలోని పోలీస్ స్టేషన్ వద్ద పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్ ఫ్లాగ్ మార్చ్ ప్రారంభించగా వినాయక ఆలయం, పొట్టి శ్రీరాములు సెంటర్ నుండి గాంధీ బొమ్మ సెంటర్, భగత్ సింగ్ సెంటర్తో పాటు పట్టణంలోని ప్రధాన వీధులలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి సతీష్ కుమార్ మాట్లాడుతూ శాంతిభద్రతలకు ఎటువంటి విఘాతం కలగకుండా ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించు కొనేందుకు, ప్రజల భద్రతకు భరోసా కల్పించేలా కేంద్ర బలగాలతో కలిసి స్థానిక పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించామన్నారు ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు సాగేలా అవసరమైన ముందస్తు చర్యలు తీసుకుంటు న్నామని, ప్రజల భద్రతకు భరోసా కల్పిస్తూనే, సార్వత్రిక ఎన్నికలను ప్రశాంతయుతంగా నిర్వహించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ జితేందర్ రెడ్డి స్థానిక ఎస్ఐ లు శ్రీరాములు శ్రీను, శివరామకృష్ణ దమ్మపేట, ములకలపల్లి ఎస్ఐలు సాయి కిషోర్ రెడ్డి రాజమౌళి సిఆర్పిఎఫ్ బెటాలియన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ దేశాలకు మోడీ పాలన దిక్సూచి

**- కల్లబొల్లి మాటలు కాంగ్రెస్ ను నమ్మొద్దు**

**- మళ్లీ మోడీనే ప్రధానమంత్రి**

**- తాండ్ర వినోద రావు**





**అశ్వారావుపేట, ఏప్రిల్ 30, ప్రజాజ్యోతి:**

గత పది సంవత్సరాల లో బిజెపి ప్రభుత్వంలో దేశం గణనీయమైన అభివృద్ధి సాధించిందని ప్రపంచ దేశాలకు భారత ప్రధానమంత్రి మోడీ పాలన దిక్సూచిగా మారిందని, ముచ్చటగా మూడోసారి మోడీనే ప్రధానమంత్రిగా ప్రమాణం స్వీకారం చేయనున్నారని ఖమ్మం బిజెపి పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు అన్నారు. మంగళవారం అశ్వారావుపేట మండల బిజెపి అధ్యక్షుడు బండారు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో భారీ ర్యాలీ చేపట్టి, కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఖమ్మం బిజెపి పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో విద్య, వైద్యం, ఉపాధి విషయాల్లో గత ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని తనకు ఓటు వేసి ఆశీర్వదిస్తే దేశంలోనే ఖమ్మం పార్లమెంటును ఆదర్శంగా నిలిపేందుకు కృషి చేస్తా నన్నారు. గత బీఆర్ఎస్ పాలనలో ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో అభివృద్ధిని మాట లకే పరిమితం చేశారని మాటలు చెప్తే అభివృద్ధి చెందినట్లు కాదని ఈ ప్రాంతం లో ప్రజలు అభివృద్ధి చెందినందుకు అనేక అవకాశాలున్న గత పాలకులు విస్మరించారన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు చాలా విజ్ఞులని, నరేంద్ర మోడీ కేంద్రంలో చేపట్టిన సంస్కరణలు గుర్తించి తన గెలుపును ఆయనకు కానుకగా ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# కేసీఆర్ రోడ్ షో కార్యక్రమానికి తరలి వెళ్లిన జెడ్పీటీసీ కామిరెడ్డి

**బూర్గంపహాడ్, ఏప్రిల్ 30, ప్రజాజ్యోతి:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఖమ్మం బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు, మహబూబాబాద్ బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత అభ్యర్థుల గెలుపును కాంక్షిస్తూ రాష్ట్ర మాజీ ప్రభుత్వ విప్ పినపాక మాజీ శాసనసభ్యులు పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు పార్టీ అధినేత మాజీ సీఎం కేసీఆర్ రోడ్ షో కార్యక్రమానికి బూర్గంపాడు మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత పార్టీ నేతలతో కలిసి పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో బూర్గంపాడు మండల సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, మాజీ ఎంపిటిసి వల్లూరిపల్లి వంశీకృష్ణ, సారపాక టౌన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొనకంచి శ్రీనివాసరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోడియం ముత్యాలమ్మ తెలంగాణ ఉద్యమ నాయకులు పోడియం నరేందర్, మాజీ వార్డ్ మెంబర్ తోకల రమణ, టౌన్ ఉపాధ్యక్షులు చట్టు ఆంజనేయులు, బూర్గంపాడు మండలం బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు గోనేల నాని, బిఆర్ఎస్ పార్టీ నాయకులు చుక్కపల్లి బాలాజీ,కైపు ఖగేందర్ రెడ్డి,గంగుల చంద్రశేఖర్ రెడ్డి, యారం పున్నారెడ్డి, చేతుల పెద్ద వీర్రాజు, కూరకుంట్ల చిన్నపరెడ్డి, యారం వెంకట్ రెడ్డి, సాని కొమ్ము రామచంద్రారెడ్డి, యువజన విభాగం అధ్యక్షులు సోము లక్ష్మీ చైతన్య రెడ్డి, భూక్య కృష్ణ, యువజన విభాగం నాయకులు టిప్పు సుల్తాన్, పంగి సురేష్, చిలకని రామకృష్ణ, పలువురు పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

## 10 ఫలితాల్లో సత్తా చాటిన బాలికలు

**టేకులపల్లి, ఏప్రిల్ 30, ప్రజాజ్యోతి:**



10 ఫలితాల్లో మండలంలోని బాలికలు ఉత్తమ ఫలితాలను సాదించి సత్తా చాటారు. మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా వెలువడిన పదవ తరగతి వార్షిక పరీక్ష ఫలి తాలలో బా గంగా టేకులపల్లి ఎం ఈవో ఠాగూర్ రాం సింగ్ మాట్లాడుతూ టేకులపల్లి మండలలో మొత్తం 15 స్కూల్ లలో 442 మంది విద్యా ర్థులు పరీక్షలకు హాజరు కాగా 403 మంది విద్యా ర్థులు ఉత్తీర్ణుల య్యారన్నారు. ఎంజెపీ టీబీసీ డబ్ల్యూర్ బాలికల పాఠశాల టేకుల పల్లికి చెందిన పోగు యాసశ్రీకి 9.8, తోట సమతకి 9.7, లింగ మర్ల సిరిలీల 9.5, జిపిఏలు సాధించారని పేర్కొన్నారు. అలాగే టేకులపల్లి చెందిన మోతుకూరి మనస్విని 9.5, మల్లు లావణ్య 9.0, మామిళ్ళపల్లి దివ్యశ్రీ 9.0 జిపీఏలు సాధించారు.

## కెసిఆర్ రోడ్ షో దృష్ట్యా ట్రాఫిక్ మళ్లింపు: డిఎస్పీ రెహమాన్

**కొత్తగూడెం క్రైమ్, ఏప్రిల్ 30, ప్రజాజ్యోతి:**

పాల్వంచ నుండి ఖమ్మం,విజయవాడ వైపుగా వెళ్ళు వాహనాలు ఓల్డ్ డిపో రోడ్డు నుండి భజన మందిర్ రోడ్డు మీదుగా సింగరేణి హెడ్ ఆఫీస్, పోస్ట్ ఆఫీస్ వైపు మళ్లింపు చర్యలు తీసుకున్నట్లు డిఎస్పి రెహమాన్ తెలిపారు. అదేవిధంగా ఖమ్మం నుండి కొత్తగూడెం మీదుగా పాల్వంచ వైపు వెళ్ళు వాహనాలు పోస్ట్ ఆఫీస్ సెంటర్ నుండి ఇల్లందు బైపాస్ రోడ్డు, హేమచంద్రాపురం, బొమ్మనపల్లి క్రాస్ రోడ్డు మీదుగా ఇల్లందు క్రాస్ రోడ్డు నకు మళ్లింపు చర్య లు తీసుకున్నారు. విజయవాడ వైపు నుండి వచ్చు వాహనాలు సింగరేణి హెడ్ ఆఫీస్,భజనమందిర్ రోడ్డు మీదుగా ఓల్డ్ డిపో రోడ్డు నుండి మొర్రేడు వాగు బ్రిడ్జ్ మీదుగా ఇల్లందు క్రాస్ రోడ్డు నకు మళ్లించడం జరుగుతుందన్నారు. వాహనదారులకు ఇబ్బందులు తలెత్తకుండా కొత్తగూడెం పట్టణ, ట్రాఫిక్ పోలీసులు చేపడుతున్న ట్రాఫిక్ డైవర్షన్ ను ప్రజలందరూ గమనించి పోలీసు వారికి సహకరించాలని కోరారు.

## ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో మహాసభ వ్యవసాయ శాఖ మంత్రివర్యులు రాక





**టేకులపల్లి, ఏప్రిల్ 30, ప్రజాజ్యోతి:**

మండలంలోని గోలియా తండ ప్రభుత్వ పాఠశాల ఎదురుగా ఉన్న ప్రదేశంలో మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో మహాసభ నిర్వహించనున్నారు. ఈ సభకు ముఖ్య అది తిగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరవు తున్నారని టేకులపల్లి మండల కాంగ్రెస్ పార్టీ కమిటీ తెలిపారు. ఈ సభకు పార్టీ ముఖ్య నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

# కేసిఆర్ రోడ్ షోను జయప్రదం చేయండి





**ఇల్లందు, ఏప్రిల్ 30, ప్రజాజ్యోతి:**

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత గెలుపును కాంక్షిస్తూ మహబూబాబాద్ లో నేడు జరగనున్న బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రోడ్ షోకు పార్టీ శ్రేణులు అభిమానులు అధిక సంఖ్యలో హాజరుకావాలని ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు కోరారు. మంగళవారం స్థానిక కరెంట్ ఆఫీస్ ఏరియా వద్ద గల బాలాజీ ఫంక్షన్ హాల్ లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చని పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వారిని చైతన్యం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

మహబూబాబాద్ పార్లమెంట్ యంపిగా మాలోత్ కవిత గెలుపు దాదాపు ఖాయమైందని, పార్టీ శ్రేణులు మెజార్టీ కోసం కృషి చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి మాలోత్ కవిత, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ దిండిగల రాజేందర్, మండల అధ్యక్షుడు శీలం రమేష్, ప్రధాన కార్యదర్శి ఖమ్మంపాటి రేణుక, జిల్లా నాయకులు సిలివేరి సత్యనారాయణ, టీబీజీకేఎస్ నాయకులు రంగనాథ్, మాజీ వైస్ ఎంపీపీ దాస్యం ప్రమోద్, పట్టణ నాయకులు పరుచూరి వెంకటేశ్వర్లు, పివి కృష్ణారావు, అబ్దుల్ నబి, గిన్నారపు రాజేష్, మున్సిపల్ కౌన్సిలర్లు తోట లలిత శారద, సంద బిందు, పాబోలు స్వాతి, కటకం పద్మావతి, సిలివేరి అనిత, కడకంచి పద్మ, జెకె శ్రీను, సయ్యద్ ఆజామ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెక్ పోస్ట్ ను ఆకస్మిక తనిఖీ చేసిన సిఆర్పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్




**టేకులపల్లి, ఏప్రిల్ 30, ప్రజాజ్యోతి:**

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని బొమ్మనపల్లి, కారుకొండ రామవరం క్రాస్ రోడ్ వద్ద ఉన్న ఎన్నికల చెక్ పోస్ట్ ను మంగళవారం సిఆర్పిఎఫ్ అసిస్టెంట్ కమాండెట్ (డీఎస్పీ రేంజ్) 58 బెటాలియన్ ధన్సయ్ లక్ష్మీ ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం చెక్ పోస్ట్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని, ఎవరైనా ఇబ్బంది కలిగిస్తే వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

## మణుగూరు ఏరియాను సందర్శించిన డైరెక్టర్ ఈ& ఎండి సత్యనారాయణ రావు





**మణుగూరు రూరల్, ఏప్రిల్ 30, ప్రజాజ్యోతి:**

సింగరేణి డైరెక్టర్ ఈ అండ్ ఎం డి సత్యనారాయణ రావు తమ అధికారిక పర్యటనలో భాగంగా ముందుగా ఏరియా జిఎం దుర్గం రామచందర్, సంబంధిత అధికారులతో కలిసి మంగళవారం కేసిహెచ్పి, పికె ఓ సి 4, గని వ్యూ పాయింట్ల సందర్శించారు. ఈ పర్యటనలో భాగంగా కేసిహెచ్పి లో జరుగుతున్న బొగ్గు సరఫరా ప్రక్రియను పరిశీలించి కోల్ డిస్పాచ్ సకాలంలో జరిగేందుకు ఎలాంటి ఆటంకాలు జరగకుండా సంబంధిత యంత్రాలను అనునిత్యం పరిశీలిస్తూ బ్రేక్డౌన్కు అవకాశం ఉన్న లోపాలను ముందస్తుగానే కనిపెట్టి సత్వర మరమ్మత్తుల ద్వారా బొగ్గు సరఫరా సకాలంలో జరిగేలా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం పీకే ఓసి ఫోర్ ఉపరితల గనిని వ్యూ పాయింట్ ద్వారా సందర్శించి బొగ్గు ఉత్పత్తి, ఓబి వెలికితీత పనులు నిర్దేశిత లక్ష్యాల మేరకు ఫలితాలు సాధించేందుకు భారీ యంత్రాల పనిగంటలు పూర్తిస్థాయిలో సూచించారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని క్వారీలలో నీటి ప్రవాహం వల్ల బొగ్గు ఉత్పత్తికి ఆటంకం కలగకుండా తగినన్ని పంపులని అందుబాటులో ఉంచుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. అదేవిధంగా విపరీతమైన వేసవి ఎండల తీవ్రత వలన కార్మికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వైద్యపరమైన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం జి ఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్టోర్ ఇన్వెంటరీ మెటీరియల్ తక్కువగా ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు అవసరమైన మేంకు మాత్రమే మెటీరియల్ సమ్మకూర్చుకోవాలని అట్టి మెటీరియల్స్ ను త్వరగతిన సంబంధిత గనుల /డిపార్ట్మెంట్లకు పంపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు డైరెక్టర్ ఈ ఎన్ ఎం కె వి రావు, పిఓ పీకే ఓసి టి . లక్ష్మీపతి గౌడ్, పి ఓ ఎంఎన్జిఓసి శ్రీనివాసచారి, ఏజీఎం నర్సిరెడ్డి, డీజీఎం రమేష్, ప్రాజెక్ట్ ఇంజనీర్ పికే ఓసి వీరభద్రుడు, ఇతర ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**మణుగూరు రూరల్, ఏప్రిల్ 30, ప్రజాజ్యోతి:**

సింగరేణి సేవా సమితి, సింగరేణి వైద్య, ఆరోగ్య విభాగం ఆధ్వర్యంలో మణుగూరు మండల పరిధిలోని సాంబయ్య గూడెం గ్రామంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. సింగరేణి ఏరియా హాస్పిటల్ డాక్టర్ సులోచన మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం తమ వంతు సామాజిక బాధ్యతగా ప్రాజెక్టు ప్రభావిత గ్రామాలతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించడం జరుగు తుందన్నారు. ఈ క్రమంలో భాగంగా ఏరియా జిఎం దుర్గం రామచందర్ ఆదేశాల మేరకు సాంబయ్య గూడెం గ్రామం గ్రామం నందు మంగళవారం నిర్వహించారు. వైద్య శిబిరంలో స్త్రీలు, పురుషులు, వృద్ధులు అధిక సంఖ్యలో విచ్చేసి మొత్తం 82 మంది వైద్య సేవలు అందుకోవడం జరిగిందన్నారు ఈ వైద్య శిబిరంలో సీజనల్ వ్యాధులతో పాటు షుగర్ బీపీ వ్యాధిగ్రస్తులను పరీక్షించి ఆయా వ్యాధులు నివారణకు ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ సులోచన స్టాఫ్ నర్స్ భూపా శ్రీ హాస్పెటల్ సిబ్బంది శ్రీకాంత్ సేవా సమితి కోఆర్డినేటర్ మారేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలలో సౌకర్యాలు పూర్తిస్థాయిలో ఉండాలి

**పాల్వంచ, ఏప్రిల్ 30, ప్రజాజ్యోతి:**

మే 13న పార్లమెంట్ ఎన్నికల దృశ్య పోలింగ్ కేంద్రాలలో సౌకర్యాలు పూర్తిస్థాయిలో ఉండాలని ఎంపీడీవో విజయభాస్కర రెడ్డి సూచించారు. మంగళవారం పాల్వంచ మండలంలోని రేగులగూడెం, మల్లారం, ఉల్వనూరు, మందరకాలపాడు, సత్యనారాయణపురం కారేగట్టు, ప్రభాత్ నగర్, పాండురంగాపురం, సూరారం పోలింగ్ కేంద్రాలను పరిశీలించి, అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా జరుగుతున్న పనులు మరుగుదొడ్లు, విద్యుత్ సౌకర్యం, త్రాగునీరు ఏర్పాట్లు వారం రోజులలో పూర్తి చేయాలని, అన్ని పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాలు ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ బొగ్గ నారాయణ, కార్యదర్శులు రాజు, రమేష్, ప్రభాకర్, రణధీర్, సతీష్, మంగ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం




**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, ఏప్రిల్ 30, ప్రజాజ్యోతి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా ఆదేశాల మేరకు జిల్లా సంక్షేమ అధికారిని వేల్పుల విజేత ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని దుర్గాబాయి దేశ్ ముఖ్ ప్రభుత్వ మహిళా టెక్నికల్ శిక్షణ సంస్థలో పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సులకు 2024-25 విద్యా సంవత్సరానికి గాను తల్లిదండ్రులు కోల్పోయిన (అనాధ) బాలికలు, తల్లి లేదా తండ్రి కోల్పోయిన బాలికలు (పాక్షిక అనాధ), నిరుపేద బాలికలు అర్హత కలిగిన వారు దరఖాస్తులు చేసుకోవాలని మంగళవారం ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి పూర్తి చేసిన బాలికలు, ఎలాంటి అర్హత పరీక్ష లేకుండా నేరుగా పాలిటెక్నిక్ డిప్లమో కోర్సులు ప్రవేశాల కొరకు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా కోరారు. అర్హత గల బాలికలు పైన తెలిపిన డిప్లమో కోర్సులు దరఖాస్తు ఫారంనకు సంబంధిత శిశు అభివృద్ధి పథకం అధికారిణులను (సీడిపిఓలు) సంప్రదించాలని సూచించారు. దరఖాస్తు ఫారములను కమిషనరేట్, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, హైదరాబాద్ కు మే 20లోపు పంపాలని తెలిపారు. అర్హత గల బాలికలందరూ ముందస్తుగానే దరఖాస్తు ఫారంనకు సంబంధిత ధ్రువప త్రాలను జత చేసి, జిల్లా సంక్షేమ అధికారిని, మహిళ, శిశు, వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ కార్యాలయం యందు అనగా జి -11డిఓసీ, పాల్వంచ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నందు మే 17వ తేదీ సాయం త్రం 5 గంటల లోపు దరఖాస్తులు సమర్పించాలన్నారు. ఇక్కడ నుండి ఎంపికైన బాలికలకు ఉచిత విద్య, వసతి కల్పించబడనని పేర్కొన్నారు.

## ఈత కొలనును ప్రారంభించిన జియం



**ఇల్లందు, ఏప్రిల్ 30, ప్రజాజ్యోతి:**

సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలోని వైసీఓఏ క్లబ్ లో గల ఈత కొలనును మంగళవారం ఏరియా జియం జాన్ ఆనంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ఈత కొలనును ప్రారంభించడం జరిగిందన్నారు. ఆరోగ్యమే మహా భాగ్యమని, ఆరోగ్యంగా ఉండడానికి మానసిక ఉల్లాసానికి ఈత అనేది చాలా చక్కటి క్రీడ అని, చాలా మంది ఉద్యోగులు సరైన శారీరక శ్రమ లేనం దున అనారోగ్యపాలవుతున్నారు. స్థానిక 24 ఏరియాలో ఉన్న ఆఫీసర్స్ క్లబ్ లోని స్విమ్మింగ్ పూల్ ను ఉపయోగించుకొనేందుకు ఉత్సాహవంతులైన ఉద్యోగులు, వారి పిల్లలు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెకె ఓసి ప్రాజెక్టు ఆఎసర్, బొల్లం వెంకటేశ్వర్లు, ఇంజనీరు నరసింహారాజు, డిజియం (పర్సనల్) జివి. మోహన్ రావు, వైసిఓఏ క్లబ్ సెక్రటరీ మహేష్, అధికారుల సంఘం నాయకులు సందీప్, డీజీఎం సివిల్ రవికుమార్, ఎస్టేట్ అధికారి శివ కుమార్, సీనియర్ పర్సనల్ అధికారి సాయి స్వరూప్, గుర్తింపు సంఘ నాయకుడు నజీర్ అహ్మద్, ప్రాతి నిధ్య సంఘ నాయకుడు యాదగిరి, శిక్షకుడు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పది ఫలితాలలో వికసించిన జ్యోతి హై స్కూల్ విద్య కుసుమాలు

**భద్రాచలం, ఏప్రిల్ 30, ప్రజా జ్యోతి**

2024 పదవ తరగతి ఫలితాల్లో భద్రాచలం పట్టణంలోని జ్యోతి హై స్కూల్ విద్యార్థిని ,విద్యార్థులు మరోసారి ప్రభంజనం సృష్టించారు విద్యాసంస్థలు స్థాపించిన నాటి నుండి ఏజెన్సీ ప్రాంతంలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ప్రిన్సిపాల్, చైర్మన్ శ్రీధర్ రెడ్డి గుర్తు చేశారు. జ్యోతి హై స్కూల్ విద్యార్థిని,విద్యార్థులు వి. పల్లవి 9. 8, జి. భార్గవి సింధు 9. 8 జిపిఏ సాధించారని,పి భవ్య సాయి సింధు, యూ. ఐశ్వర్య, ఎస్.కె రిషద్ లు 9. 5 జి పి ఏ గ్రేడ్లు సాధించారని ప్రిన్సిపాల్ శ్రీధర్ రెడ్డి తెలిపారు. 8. 8 జి పి ఏ కూడా అనేకమంది విద్యార్థులు సాధించారని, జ్యోతి హై స్కూల్ విద్యాసంస్థ మరెన్నో ఉన్నత శిఖరాలను అవరోధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇంతటి విజయానికి కారుకులైన అద్యాపిక, అధ్యాపకులతో పాటు తల్లితండ్రుల సహకారం మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని,ఉపాధ్యాయురాలు, విద్యార్థులు పాల్గొన్నారు.







## పది ఫలితాలలో శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థుల హవా

**పాల్వంచ, ఏప్రిల్ 30, ప్రజాజ్యోతి:**

పట్టణ పరిధి కాంట్రాక్టర్స్ కాలనీలోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు మంగళవారం ప్రకటించిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 47మంది విద్యార్థులకు 47మంది వందశాతం ఉత్తీర్ణత సాధించి అద్భుత ప్రతిభ కనబరిచారని, పి. సుధీష్ణ 9. 8 జిపిఎ, వి. లిఖిత సాయి 9. 7జిపిఎ, టి. వినీత్ర సాయి దొర 9. 7 జిపిఎ వీటితో పాటుగా 13 మంది విద్యార్థులు 9 జిపిఎ పైన సాధించారాని పాఠశాల ప్రిన్సిపాల్ ఇస్మాయిల్ తెలియజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులను ప్రిన్సిపల్ ఇస్మాయిల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఇస్మాయిల్, డీన్ నాగేశ్వరరావు, సి ఇంచార్జ్ నాగబాబు, ప్రైమరీ ఇంచార్జి వర్ధిని, ప్రి ప్రైమరీ ఇంచార్జి శిరీష, విద్యార్థులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. అదేవిధంగా ఇంతటి విజయాన్ని సాధించిన విద్యార్థులను పాఠశాల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం జయప్రకాశ్, కో ఆర్డినేటర్ వెంకట్ అభినందించారు.






## పది ఫలితాల్లో మెరిసిన, మైనార్టీ గురుకుల బాలికలు

**బూర్గంపహాడ్, ఏప్రిల్ 30 ప్రజా జ్యోతి**

37మంది విద్యార్థినులకు గాను 36 మంది విద్యార్థినులు ఉత్తీర్ణత సాధించడం( 97. 30%) జరిగినది ఇందులో ఎండి జోహా మాహీన్, పి. గ్రీష్మ 9. 2 జిపిఏ సాధించి ప్రథమ స్థానంలో, ఎస్. కె ఆయేషా, ఎండి . మైమున్నిస, ఏ రష్మిత. 9. 0 జిపిఏ సాధించి ద్వితీయ స్థానంలో , మరియు ఎండి . జాస్మిన్, ఎండి. జైనాబ్ 8. 5 జిపిఏ సాధించి తృతీయ స్థానంలో నిలిచారు . వీరందరికీ పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి పి. వి గీతా జ్యోతి , పాఠశాల కో ఆర్డినేటర్ వి. మల్లీశ్వరి మరియు పాఠశాల ఉపాద్యాయ బృందం మరియు తల్లి దండ్రులు విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.







## జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఉచిత బాల విజ్ఞాన మేళ

**పాల్వంచ, ఏప్రిల్ 30, ప్రజాజ్యోతి:**

జన విజ్ఞాన వేదిక, తెలంగాణ పిలుపు మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పాల్వంచ మార్కెట్ ఏరియాలోని స్టార్ చిల్డ్రన్ ఉన్నత పాఠశాల నందు మే 3వ తేది నుండి 5వ తేదీ వరకు బాల విజ్ఞాన మేళ ను పాఠశాల యాజమాన్యంతో కలసి నిర్వహిస్తున్నట్లు జేవీవీ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతిరావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 6 నుండి 10 తరగతుల ప్రభుత్వ, ప్రైవేటు విద్యార్థులకు ఉదయం 8. 30 గంటల నుండి 11 గంటల వరకు మూడు రోజుల పాటు ఫన్ మ్యాథమెటిక్స్, ఆర్ట్ అండ్ డ్రాయింగ్, కిచెన్ కెమిస్ట్రీ, స్టోరీ టెల్లింగ్ మొదలగు అంశాలలో ఉచిత శిక్షణ నిర్వహించబడుతుందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు ప్రోగ్రాం కో ఆర్డినేటర్ బాలు, పాఠశాల యాజమాన్యం పి. పుష్పలత 9346787949, 9701898035 నంబర్ లను సంప్రదించాలని తెలియజేశారు.

